# సింగల్ యూజ్ ప్లాస్టిక్ అమలును కఠినంగా చేపట్టాలి



**అనంతపురం, ఏప్రిల్ 28 నవభూమి** అనంతపురం నగరంలో, మున్సిపాలిటీల పరిధిలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ అమలును కఠినంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సింగల్ యూజ్ ప్లాస్టిక్ అమలుపై సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగల్ యూజ్ ప్లాస్టిక్ అమలుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి అర్బన్ మరియు వార్డు స్థాయి కమిటీలను 24 గంటల్లోగానియమించాలన్నారు. నగరంలో 56 మంది ట్రేడర్స్ ని ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో నిత్యం తనిఖీలు చేయాలని, ఫైన్ లు వేయాలని, మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లపై రోజువారీగా దాడులకు సంబంధించిన నివేదికలు అందజేయాలని, అందరికీ నోటీసులు జారీ చేసి 7 రోజుల సమయం ఇవ్వాలని, ఈ వారంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ అమలుపై వారితో సమావేశం నిర్వహించాలన్నారు. ఎక్కడ సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకుండా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. నగరంలో ప్లాస్టిక్ ఉపయోగించుకుండా చూడాలని, డ్రైన్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, నగర పాలక సంస్థ ఈఈ షాకిర్ హుస్సేని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ,డిస్కవర్ అనిల్ కుమార్, పాల్గొన్నారు.

## పోతునూరులో ప్రారంభమైన జాతీయ ఉపాధి హామీ పథకం పనులు





**దెందులూరు ఏప్రియల్ 28 నవభూమి** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో ప్రారంభమయ్యాయి. ప్రతి కుటుంబానికి వంద రోజులు ఉపాధి హామీ పథకం పనులు కల్పిస్తున్నామని ఉపాధి హామీ పథకం అధికారులు తెలిపారు. ఎండ దెబ్బ తగలకుండా ఉదయం సమయంలోనే ఉపాధి పనులు నిర్వహిస్తున్నామని పోతునూరు ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు

## భీమడోలులో కంచి కామాక్షి కాలనీలో గ్రావెల్ రోడ్డు పరిశీలన



**దెందులూరు ఏప్రిల్ 28 నవభూమి** ప్రతి ఒక్కరు పంచాయతీ ఆస్తిను తమ అస్తిగా భావించి రోడ్లను కాపాడాలని పారిశుద్ధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేస్తూ ఇళ్లలో వాడకం నీరు రోడ్లపైకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి భీమడోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి కే వి ఎల్ తనుజా అన్నారు.సోమవారం భీమడోలు గ్రామ పంచాయతీ పరిధిలోని రూ రెండు లక్షల రూపాయలతో నూతనంగా కంచి కామాక్షి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న గ్రావెల్ రోడ్లను పంచాయతీ కార్యదర్శి కే వి ఎల్ తనుజా పరిశీలించారు. అరుంధతి కాలనీ, జక్కం శెట్టి వారి వీధి, లక్ష్మీ గారి మిల్లు వెనక తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ అవుట్లెట్ కొరకు స్థల పరిశీలన సచివాలయ సచివాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులతో కలిసి పంచాయతీ కార్యదర్శి కె వి ఎల్ తనుజా పరిశీలించారు.

## ఘనంగా ఆంధ్రుల అన్నపూర్ణగా పేరుపొందిన డొక్కా సీతమ్మ వర్ధంతి




**దెందులూరు ఏప్రిల్ 28 నవభూమి** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఆంధ్రుల అన్నపూర్ణగా మంచి పేరు పొంది అన్నమో రామచంద్ర అన్న వారి ఆకలి తీర్చి ఆంధ్రుల అన్నపూర్ణగా పేరు పొందడంతో పాటు పేదల కడుపు కాలకుండా నిత్యం ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చిన స్వర్గీయ డొక్కా సీతమ్మ సేవలు మంచి గుణం ఈ ప్రపంచం లో మనుషుల మనుగడ ఉన్నంతసేపు డొక్కా సీతమ్మ మంచితనం ఉంటుందని కొల్లేరు ఆడపడుచు, తెలుగుదేశం పార్టీ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ మహిళా నాయకురాలు, కొల్లేరు సంక్షేమ సమితి చైర్ పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు. సోమవారం స్వర్గీయ డొక్కా సీతమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ముంగర ఉమాదేవి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం డొక్కా సీతమ్మ చేసిన సేవ. అన్నదానం మంచితనంను కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి కొనియాడారు.

### ప్రధాని పర్యటనపై
# కూటమి నాయకులతో సమీక్ష





**దెందులూరు ఏప్రిల్ 28 నవభూమి** దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన నియోజకవర్గ సమన్వయ కమిటీ, సహా నియోజకవర్గ కూటమి ముఖ్య నేతల భేటి – ముఖ్య అతిథిగా పాల్గొన్న "ప్రధాన మంత్రి మోదీ అమరావతి పర్యటన" కార్యక్రమ ప్రత్యేక నియోజకవర్గ పరిశీలకులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొత్త పేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. నియోజకవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీ , బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, నియోజకవర్గ జనసేన ముఖ్య నాయకులు. మే 2వ తేదీన అమరావతిలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతల మీదుగా జరగనున్న అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునః ప్రారంభం కార్యక్రమాన్ని భారీగా విజయవంతం చేసే దిశగా దెందులూరు నియోజకవర్గంలో సన్నాహక సమావేశం – క్యాడర్ కు దశ దిశా నిర్దేశం చేసిన నాయకులులిఈ సందర్భంగా కార్యక్రమ దెందులూరు నియోజకవర్గం ప్రత్యేక పరిశీలకులు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు మాట్లాడుతూ "రాజధాని లేని రాష్ట్రానికి అమరావతి వంటి గొప్ప రాజధాని నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించుకున్నారు అని, గత వైసిపి ప్రభుత్వం అమరావతి రాజధాని తీవ్రంగా నాశనం చేసిందని తెలిపారు. ఆనాడు 2019లో అదే ప్రభుత్వం కొనసాగి ఉండుంటే ఈనాడు రాజధాని నిర్మాణం పూర్తి అయ్యి రాష్ట్రానికి మరింత అభివృద్ధి చేసేందుకు మెరుగైన అవకాశాలు ఉండేవని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు గారు తెలిపారు. మూడు రాజధానుల పేరుతో ఆనాడు జగన్ రాష్ట్రంలో మూడు ముక్కలాట నడిపారని, ఈరోజు తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహాసంకల్పంతో రాజధాని నిర్మాణం పనులు పునః ప్రారంభానికి భారత ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుసంపన్నం అవ్వటానికి అమరావతి రాజధాని ఎంతో అవసరం అని, ఈ సందర్భంగా మే రెండవ తేదీన అమరావతిలో జరగనున్న అమరావతిలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరగనున్న అమరావతి రాజధాని నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమానికి దెందులూరు నియోజకవర్గానికి పరిశీలకులుగా తాను రావడం ఎంతో గర్వంగా ఉందని రావడం జరిగిందని తెలిపారు. స్థానిక దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తనకు ఎంతో సన్నిహిత మిత్రుడు అని, అనుభవజ్ఞుడు అని ,ఎంతో మందికి ఆయన ఒక రోల్ మోడల్ గా నిలిచారు అని చింతమనేని అంటేనే ఒక బ్రాండ్ ఇమేజ్ ఉన్న వ్యక్తిగా ఉండటం ఎంతో అభినందనీయమని తెలిపారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ"ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహా సంకల్పంతో ఆంధ్రుల ఆత్మగౌరవంకి ప్రతీకగా అమరావతి రాజధాని నిర్మాణం చరిత్రలో నిలిచిపోనుందని, ప్రజా రాజధాని అమరావతిని నాశనం చేయటం కోసం గత వైసిపి ప్రభుత్వం ఎన్నో కుట్రలు చేసింది అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే అమరావతి రాజధాని అడ్డంకులు పరిష్కరించి ప్రజా రాజధాని నిర్మాణం ముందుకు సాగుతుంది అని, మే 2వ తేదీన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతిలో లక్ష కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో పండగ వాతావరంలో జరగనున్న అమరావతి రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభ కార్యక్రమాన్ని దెందులూరు నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి దెందులూరు నియోజకవర్గం నుంచి దాదాపు 70 బస్సుల్లో తో పాటు కార్ల ద్వారా వేలాదిగా కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు అమరావతికి తరలి వెళ్ళనున్నట్లు, వారికి సౌలభ్యం కోసం గన్నవరం వద్ద భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కార్యక్రమానికి వెళ్లే దెందులూరు నియోజకవర్గం ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వేసవి నీ దృష్టిలో ఉంచుకొని ఎండతాపం తగలకుండా కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ మాట్లాడుతూలి "దేశంలో ప్రస్తుతం నెలకొన్నటువంటి పరిస్థితులు అందరికీ తెలిసినవే అని అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీద ఉన్నటువంటి అభిమానంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునః ప్రారంభ కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు అంతర్జాతీయ స్థాయిలో దేశం గర్వించదగ్గ విధంగా అమరావతి రాజధాని నిర్మాణం కాబోతుందని ఎందుకు కేంద్రం తరపున బిజెపి కేంద్రం తరపున నరేంద్ర మోడీ సర్కార్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, ఈ కార్యక్రమానికి దెందులూరు నియోజకవర్గం పరిధిలోని తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని ఘనవిజయం విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ తెలిపారు ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), లావేటి శ్రీనివాస్, బొప్పనసుధ, నంబూరి నాగరాజు, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, గారపాటి రామ సీత, మోతుకూరి నాని, నేతల రవి, గుత్తా అనిల్, మోరు శ్రావణి, జనసేన నాయకులు పవన్, ఉప్పు కల్కి రమేష్ , గరికిపాటి నాగేశ్వరరావు (చంటి బాబు), సహా కూటమి నాయకులు మంచినేని శ్రీనివాస్, మాగంటి ప్రభాకర్ (లాయర్ ప్రభాకర్ ), కమ్మ శివరామ కృష్ణ, కొండయ్య చౌదరి, బోడ్డేటి మోహన్, శివ మణి గౌడ్, మోరు విజయ రామరాజు, కసుకుర్తి (యూత్) రామక్రిష్ణ సహా పలువురు క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జులు తోపాటు టిడిపి బిజెపి జనసేనకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు..

## సమాజంలో సేవ ద్వారానే ఎక్కువ గుర్తింపు లభిస్తుంది

◆ నెల్లూరు జిల్లా కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పేరూరి ప్రదీప్





**నెల్లూరు,ఏప్రిల్ 28,(నవభూమి)::**సమాజంలో సేవ ద్వారానే ఎక్కువ గుర్తింపు లభిస్తుందని నెల్లూరు జిల్లా కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పేరూరి ప్రదీప్ పేర్కొన్నారు.పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరు లోని టౌనుహాలు నందు "ప్రపంచ నృత్య దినోత్సవం" ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శుభమస్తు షాపింగ్ మాల్ అధినేత బయ్యా శ్రీనివాసులు మాట్లాడుతూ కళ అనేది కళ కోసం కాదు,ప్రజల సంక్షేమం కోసం మాత్రమే అని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.నిజమైన కళాకారుడు ప్రేక్షకుల నుండి స్పందనను కోరుకుంటారని తెలిపారు.అనంతరం రెండు తెలుగు రాష్ట్రాలలో సాంస్కృతిక,సేవా కార్యక్రమాలు చేస్తున్న మురళీమోహన్ రాజును అభినందించారు.ముందుగా అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ప్యూర్ స్మైల్ చారిటీ చైర్ పర్సన్ డాక్టర్ షేక్ పర్వీన్ చేస్తున్న సామాజిక సేవలను గుర్తిస్తూ.. జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేశారు.అనంతరం కళారత్న అవార్డు గ్రహీతలు ఎమ్.శంకర్,డాక్టర్ ఆమంచ అంజయ్య, అభిదా సుల్తానా సయ్యద్,డాక్టర్ రాచపాలెం రఘు,వై.శ్రీనివాస బాబు, వైష్ణవి, కేతా సుధాకర్ రెడ్డి, పద్మావతి గంగాధరి, చెన్నారెడ్డి శరణ్య రెడ్డి,రాళ్లపల్లి సాయి కృష్ణలను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో షేక్ రియాజ్ భాష,డాక్టర్ చీదరాల చెన్నయ్య,బొమ్మి నాగ కిషోర్, పొంగూరు సుబ్బారెడ్డి,డాక్టర్ రాధ కుసుమ, అందే శ్రీనివాసులు,డాక్టర్ కూరపాటి శ్యాందన్, మురళీమోహన్ రాజు,ఎన్.సత్యనారాయణ, గంటా వెంకట రవి కుమార్,ఎన్.సత్యనారాయణ రావు,రవి గోగులపల్లి,పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లాకు మానవ రూపంలో వచ్చిన దైవం

**అనంతపురం ఏప్రిల్ 28 నవభూమి** నగరంలోని జిల్లా పరిషత్ డిపిఆర్సి మీటింగ్ హాల్లో రాజకీయాలకతీతంగా పాల్గొన్న జిల్లా అనేకమంది వివిధ పార్టీలకు చెందినటువంటి నాయకులు ఆర్డిటి సేవలు కొనసాగించాలని తీర్మానించారు. ఈ మధ్యకాలంలో ఎఫ్‌సీఆర్ ఎ ద్వారా విదేశీ నిధులు ఆర్డిటికీ నిలుపుదల చేయడంపై అనేకమంది నాయకులు తమ ఆవేదనను ఈ వేదికపై తెలియజేశారు. ఈ జిల్లాలో ఆర్డిటి సంస్థను కొనసాగించడం ఎంతో అవసరం అని అనేకమంది తెలియజేశారు.ఆర్డిటి ఫెర్రర్ జిల్లాకు వచ్చినప్పటి నుంచి తాను తుది శ్వాస విడిచే వరకు ఏ మతాన్ని ప్రచారం చేయలేదని కేవలం జిల్లా కు సేవా కార్యక్రమాలు మాత్రమే చేశారని అనేకమంది కొనియాడారు. ఆర్ డి టి స్వచ్ఛంద సేవ సంస్థ జిల్లాలో ఉన్నత విద్యను ప్రోత్సహిస్తుందని, వాటర్ షెడ్ కార్యక్రమాలు నిర్వహించిందని ఆరోగ్య కార్యక్రమాలకు ఆసుపత్రులను నెలకొల్పిందని, అగ్రికల్చర్ లో కూడా మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, సోలార్, డ్రిప్పు, ఎకాలజీ, నీటి నిలువలు, పాఠశాల ద్వారా విద్య నిర్వహించారని అనేక మంది ఆర్డిటి సేవలను కొనియాడారు. అనంతపురం ఎంపీ మాట్లాడుతూ ఇన్ని సేవలను ఉచితంగా పేద ప్రజలకు అందించడంలో ఆర్డిటి సంస్థ జిల్లాలో ప్రముఖ స్థానం వహించిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు నాయకులు, సంస్థలు పాల్గొన్నారు. హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారది మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి ,జడ్పీ చైర్మన్ గిరిజమ్మ , రాష్ట్ర వర్కింగ్ సభ్యులు జగదీష్ జిల్లా నాయకులు జాఫర్ , నల్లప్ప భాష ,నాగరాజు, లింగమయ్య తదితరులు అనేకమంది ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు.




## హనుమాపురం సమీపంలో రోడ్డు ప్రమాదం ఒకరు మృతి



**పెద్దకడబూరు ఏప్రిల్ 28(నవభూమి)** పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామ శివారుల్లో సోమవారం జాతీయ రహదారిపై బులెరా వాహనం వెనుక నుంచి వచ్చి ముందు వెళ్తున్న ఆటోను బలంగా ఢీకొంది.ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పూతలపట్టుకు చెందిన సుమతి (45) అనే మహిళ మృతి చెందినట్లు ఏఎస్ఐ ఆనందు తెలిపారు.అలాగే ఆటో డ్రైవర్ ధరణి,మరో మహిళకు తీవ్ర గాయాలైనట్లు,అలాగే బాధితులను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## బర్లీ రైతుల కష్టాలపై సర్కార్ కరుణ - కంపెనీలతో నేడు భేటీ

### మంత్రితో భేటీ అయిన ఎమ్మెల్యే ఏలూరి




**అమరావతి, ఏప్రిల్ 28 (నవభూమి)** బర్లీ పొగాకు రైతులు సరైన ధరలు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యి రైతుల కష్టాలను వివరించారు. రైతుల కష్టాలను ఆలకించిన మంత్రి, తక్షణమే స్పందించి మంగళవారం సెక్రటేరియట్‌లో పొగాకు కంపెనీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో రైతుల సమస్యలపై చర్చించి పరిష్కారం కనుగొననున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరమైతే ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తుందని కూడా ఆయన తెలిపారు. గతంలో సీఎం దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లినట్లు ఆయన వెల్లడించారు. రైతుల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వానికి ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.మంత్రి అచ్చెన్నాయుడు కూడా రైతులకు అండగా ఉంటామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నల్లబర్లీ పొగాకు ఎక్కువగా విదేశాలకు ఎగుమతి అవుతుందని, తద్వారా ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందని ఎమ్మెల్యే ఏలూరి మంత్రికి వివరించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రైతులకు న్యాయం చేస్తుందని ఆశిస్తున్నారు.

## గుడిపాడులో లక్ష్మీ ఆక్వా ఫీడ్ అండ్ నీడ్స్ షాపు ప్రారంభం

### దీపక్ నెక్సజన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం

**దెందులూరు ఏప్రిల్ 28 నవభూమి:** చేపల మేతలకు నాణ్యమైన మంచి చేపల ఉత్పత్తులకు మేతలను అందించడంలో రైతుల అభివృద్ధి, సంక్షేమంలో దీపక్ నెక్సిజన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని దీపక్ నెక్స్ట్ జాన్ అండ్ ఫీడ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అడుసుమిల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం మండలం పెదపాడు మండలం గుడిపాడు గ్రామంలోని గ్రామ ప్రముఖులు సైదు సోమేశ్వరరావు నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ ఆక్వా ఫీడ్స్ అండ్ నీడ్స్ షాపును దీపక్ నెక్సిజన్ ఫీట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దీపక్ ఆక్సిజన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ల డైరెక్టర్ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం, లక్ష్మీ ఆక్వా ఫీడ్స్ గుడిపాడు షాప్ అధినేత సైదు సోమేశ్వరావు మాట్లాడుతూ తమ వ్యాపారాన్ని గుడిపాడు తో పాటు శివారు గ్రామాల ప్రజలందరూ ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దీపక్ నెక్సజన్ సీడ్స్ టెక్నికల్ చీఫ్ ఎడ్ డాక్టర్ ఎం వి డి మల్లేశ్వరరావు, సి ఓ ఓ ఏ వి శేషాద్రి రావు, వాల్విన్ ఆక్వా ప్రవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కురేల్లా రాజేంద్రప్రభు, కార్తికేయ ఆక్వా ఫీడ్స్ ఎం కల్కేశ్వరరావు, మార్కెటింగ్ యాడ్ కే రాజేశ్వరరావు కంపెనీ అధికారి దుర్గాప్రసాద్, గుడిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జయ మంగళ నాగేంద్ర శ్రీనివాసరావు, విజయ మంగళ తరుణ్ బాబు, జయ మంగళ ఈశ్వర్ రాజు, గుడిపాడు గ్రామ పెద్దలు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు







# సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.సుభాషిణి సేవలు ప్రశంసనీయం



**బాపట్ల – నవభూమి :** బాపట్ల, సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.సుభాషిణి సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుభాషిని స్వచ్ఛంద పదవి విరమణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగుల పదవీ విరమణలు సామాన్యమని అయినప్పటికీ పది విరమణ చేయడం కొంత బాధగా ఉంటుందని ఆయన అన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుభాషిని కొల్లూరు వరద సమయంలో మహిళా అధికారి అయినప్పటికీ చాలా కష్టపడి పని చేశారని ఆయన కొనియాడారు. సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుభాషిని శేష జీవితం సంతోషంగా ఆనందం గా ఉండాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి రాజ్ దిబోరా, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లావ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ , జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ , తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో ప్రజలు అధిక వేడి వలన వడదెబ్బకు గురయ్యే అవకాశం




**దెందులూరు ఏప్రిల్ 28 నవభూమి** వేసవికాలంలో ప్రజలు అధిక వేడి వలన వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు సూచించారు స్థానిక ద్వారకాతిరుమల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర గున్నంపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ వేసవికాలంలో అధిక వేడి వలన శరీరంలో ఉండే నీరు చమట రూపం బయటకు పోవడం వల్ల వ్యక్తి వడ దెబ్బకి గురయ్యే అవకాశం ఉందని కాబట్టి ప్రజలు వీలైనంతవరకు 12 గంటల లోపు పని ముగించుకోవాలని మరల నాలుగు తర్వాత పని చేసుకోవాలని కాటన్ దుస్తులు ధరించాలని తలపాగా టోపీ కళ్లద్దాలు పెట్టుకోవాలని ఎక్కువ ద్రవ పదార్థాలు కొబ్బరి నీళ్లు, లోకోజ్ వాటర్, షర్బత్, ద్రావణాన్ని తీసుకోవాలని, దూర ప్రయాణాలు మానుకోవాలని చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీలు వృద్ధులు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు అలాగే పల్లపు ప్రాంతాల్లో అక్కడక్కడ మలేరియా డెంగు తదితరులు జ్వరాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి, ప్రజలు వారానికి ఒకసారి మంచినీటి నిల్వ ప్రాంతాలైన తొట్టెలు, డ్రమ్ములు,నీళ్ల ట్యాంకులు, పూల కుండీలు ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని సాయంత్రం సమయములో కిటికీలు వేసుకోవాలని దోమ తెరలు వాడాలని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లోనూ డెంగ్యూ, మలేరియా పరీక్షలు ఉచితంగా చేస్తారని జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా వైద్య సిబ్బంది సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎం ఎన్ ఎం లలితకుమారి హెల్త్ అసిస్టెంట్స్ మేక శ్రీనివాస్, సురేష్ ఆశా కార్యకర్తలు సీత కమల,రాణి,నాగమణి తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్ర యూనివర్సిటీ లోగో పోటీల్లో ప్రతిభ కనబరిచిన గోపన్నపాలెం విద్యార్థి





**దెందులూరు. ఏప్రిల్ 28 నవభూమి** ఆంధ్ర యూనివర్సిటీ వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం లోగో పోటీలలో దెందులూరు మండలం గోపన్నపాలెం శివారు వేగవరం గ్రామానికి చెందిన షేక్ రఫీ అత్యంత ప్రతిభ కనబరిచి పోటీల్లో మొదటి స్థానం సాధించాడు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోపన్న పాలెం విద్యార్థి డ్రాయింగ్ మాస్టర్ మొక్కల రాంబాబు అలియాస్ చిత్రాలయ రాంబాబు శిష్యుడు రఫీ సాధించిన విజయం ఆంధ్ర యూనివర్సిటీ 100 సంవత్సరాల లోగో కాంటెస్ట్ లో గెలుపొంది... వైస్ ఛాన్సలర్ రాజశేఖర్ చేతుల మీదుగా సన్మానిచారు. ఈ సందర్భంగా గోపన్న పాలెం ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం డాక్టర్ మరీదు మనోహర్ తెలుగు ఉపాధ్యాయుడు మాసగిరి శ్రీనివాసరావు తో పాటు పలువురు ఆ విద్యార్థిని అభినందించారు

## బడేటి బుజ్జన్న టీం సభ్యులు మజ్జిగ పంపిణీపై పలువురు అభినందనీయం

**దెందులూరు ఏప్రిల్ 28 నవభూమి** ఏలూరు స్థానిక వై ఎం హెచ్ హాల్ సెంటర్ నందు ప్రజల దాహార్తి తీర్చడానికి బడేటి బుజ్జన్న టీం సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం నాడు చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు.ఇటువంటి కార్యక్రమలను ఏర్పాటు చేయటంపై పలువురు నగర పుర ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.ఏలూరు ప్రజానీకంతో పాటు ప్రయాణికులకు,కొల్లేరు నుండి ఏలూరుకు షాపింగ్ చేయడానికి వచ్చే యావన్మంది ప్రజానీకానికి దాహార్తి సమస్య లేకుండా చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బడేటి బుజ్జన్న టీం సభ్యులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు,కార్మికులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





### అనంత కరువును రూపుమాపడమే

# ఆర్డిటి సంస్థ లక్ష్యం

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలుస్తాం కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తాం
- విన్సెంట్ ఫెర్రర్ ను అనంత జిల్లాలో ఒక దేవునిలా కొలుస్తారు
- ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ఆరోగ్య రంగానికి పెద్దపీట వేస్తున్నారు




**అనంతపురం బ్యూరో ఏప్రిల్ 28 నవభూమి** అనంతపురం ఉమ్మడి జిల్లా లో కరువును రూపుమాపడ మే ఆర్డిటి సంస్థ లక్ష్యమని అనంతపూర్ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కె పార్థసారథి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ బోయగిరి జమ్మ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్, సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప లు స్పష్టం చేశారు.అనంతపూర్ నగరంలోని జడ్పీ సమావేశ భవనంలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్టును కాపాడుకుందాం ఎఫ్ సి ఆర్ ఏ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలనికోరుతూ అఖిల పక్షం నేతల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపూర్ జిల్లాలో ఆర్డిటి సంస్థ 1969 సంవత్సరం నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా అనంతపూర్ జిల్లాలో మొట్టమొదట వ్యవసాయ బావుల్లో బోర్లు వేసి రైతులకు నీరు అందించిన ఘనత ఆడిటి వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ కి దక్కిందన్నారు. గ్రామాల్లో పాఠశాలలు, గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. అనంతపూర్ జిల్లాలో లక్షలాదమంది పేద విద్యార్థులను చదివించడం జరిగిందన్నారు. విద్య, వైద్యం, మహిళా సాధికారత, సుస్థిర వ్యవసాయం, వాటర్ షెడ్లు, పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు , నిరుపేదలకు పక్కా గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు కూడా ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలసి వినతి పత్రం అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఆర్డిటి సంస్థ లేకపోతే పేద ప్రజలు అడుగు బలహీనవర్గాలు చాలా ఇబ్బందులకు గురవతారని జిల్లా కరువును దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు కూటమి ప్రజా నిధులు అందరూ కలిసి ఆర్డిటి సమస్త చేసే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రికి వివరించడం జరుగుతుందన్నారు. అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అఖిల పక్షం నేతల ఆధ్వర్యంలో అందరూ కలిసికట్టుగా ఉండి ఆర్డిటి సంస్థ అనంతపురం జిల్లాలో ఉండడంవల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలు గురించి ఎన్డీఏ ప్రభుత్వానికి వివరిస్తామన్నారు. అనంతపూర్ జిల్లాలో బత్తలపల్లి, కనేకల్లు, కళ్యాణ్ దుర్గం పట్టణాల్లో మూడు హాస్పిటల్స్ ను ఏర్పాటుచేసి అందులో 611 పడకల ఆస్పత్రులను ఆర్డిటి సంస్థ గత 20 సంవత్సరాల క్రిందటే ఏర్పాటుచేసి రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని పార్లమెంట్ సభ్యులు అందరూ కలిసి ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను కలిసి వినత పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఎంతో కృషి చేస్తుందన్నారు. జిల్లాలో ఆర్ డి టి సంస్థ వల్ల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని ఆర్డిటి సేవలు ఎంతో అవసరం అన్నారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కులాలకు మతాలకు అతీతంగా ఆర్డిటి సంస్థ సేవలు అందిస్తుందన్నారు. విన్సెంట్ ఫెర్రర్ పేదల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. లక్షలాదిమంది ప్రజలకు ఉచితంగా గృహాలు నిర్మించారన్నారు. విన్సెంట్ ఫెర్రర్ ను అనంతపూర్ జిల్లాలో ఒక దేవునిలా కొలుస్తున్నారన్నారు. అనంతపూర్ జిల్లాలోనే కాకుండా ప్రకాశం, కర్నూలు, కడప తెలంగాణ వరంగల్లు ఖమ్మం జిల్లాలో కూడా ఆర్డిటి సమస్త ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అనంతపూర్ జిల్లాలో గ్రామీణ క్రీడ రంగాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో అనంతపురం నగరంలో 54 ఎకరాల్లో ఆర్డిటి క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేసి అందులో క్రికెట్, వాలీబాల్, ఫుట్బాల్, వికలాంగులకు ప్రత్యేకంగా క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ స్టేడియంలో భారతదేశంలోని క్రికెటర్లే కాకుండా ఇతర దేశాలకు చెందిన క్రికెటర్లు ఈ స్టేడియంలో 20 ,20 మ్యాచ్లు కూడా ఆడడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్స్ చేస్తూ వారు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆర్డిటి సంస్థ ప్రోత్సహిస్తున్నారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ 1969లో విన్సెంట్ ఫెర్రర్ అనంతపూర్ జిల్లాలో ఏర్పాటుచేసి కరువు రూపుమాపడం జరిగిందన్నారు. ఒక మినీ ప్రభుత్వంలో ఆర్డిటి సంస్థ తయారై ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో రోడ్లు వేయడంతో పాటు బడుగు బలహీన వర్గాలకు గృహాలు నిర్మించడం జరిగిందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ ఆర్డిటి సంస్థకు విదేశాల నుంచి వచ్చే నిధులను కేంద్ర ప్రభుత్వం నిలిపివేయడం మంచి పద్ధతి కాదన్నారు. గత 55 సంవత్సరాల నుంచి ఆర్డిటి సంస్థ జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని కులాలకు మతాలకు అతీతంగా ఆర్డిటి సంస్థ పనిచేస్తుంటే ఒక మతాన్ని ఆపాదించి కేంద్ర ప్రభుత్వం నిధులను ఇవ్వకుండా ఆర్డిటి సంస్థను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. గ్రామాల్లో తాగు, సాగునీరు అందించి ప్రజలకు మెరుగైన ప్రమాణాలను అందిస్తున్న ఏకైక సంస్థ ఆర్డిటి సమస్త అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, చిరుతల మల్లికార్జున, కేశవరెడ్డి, మార్కెట్ యార్డు ఓబిరెడ్డి, వైసిపి, సిపిఐ, సిపిఐ, బి ఎస్ పి ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**ఎమ్మిగనూరు,ఏప్రిల్ 28 (నవభూమి):** సాదాసీదాగా సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన,ఎంపీడీఓ పుల్లయ్య ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం సాగింది.నందవరం మండల అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఎంపీపీ అన్నారు.ముఖ్యంగా తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు గత మూడు నెలలో తమ శాఖలలో చేసిన,చేయబోయే అభివృద్ధి కార్యక్రమాల వివరాలను సభలో చదివి వినిపించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి రఘునాథ్ మాట్లాడారు. పదవ తరగతిలో మండలంలో విద్యార్థులు 47 శాతము ఉత్తీర్ణత సాధించడం జరిగింది.గత సంవత్సరము కంటే ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం పెరిగిందన్నారు.పదవ తరగతిలో విద్యార్థులు ఫెయిల్ కావడానికి కారణం వలసలు అన్నారు.తల్లిదండ్రుల వలసలు వెళితే తమ పిల్లలను కూడా తీసుకొని వెళుతున్నారు.వారు చదువుకోకుండా వచ్చి పరీక్షలు రాయడం వలన ఉత్తీర్ణత శాతం తగ్గుతుందన్నారు.విద్యార్థులు క్రమము తప్పకుండా స్కూళ్లకు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ అనంతరం ప్రతి ఒక్క తరగతికి ఉపాధ్యాయులను ప్రభుత్వం కేటాయిస్తుందని తెలిపారు.ఇప్పుడున్న ఉపాధ్యాయుల కొరత తీరబోతుందని తెలిపారు.పంచాయతీరాజ్ అధికారి నరసింహులు మాట్లాడారు.ఉపాధి హామీ పథకం కింద 4 కోట్ల రూపాయల రోడ్డు పనులను చేయడం జరిగింది.కానీ ప్రభుత్వం నుండి నిధులు రావడం లేదు.2 కోట్ల 80 లక్షల రూపాయలు రావాల్సి ఉందన్నారు.ఐసిడిసి సూపర్వైజర్ సుచరిత మాట్లాడారు.మండలంలో 70వేల మంది జనాభా వున్నారు.వారి పిల్లలకు ఇప్పుడున్న అంగన్వాడి సెంటర్ లు సరిపోవటం లేదు. అదనంగా 15 సెంటర్లోని ఇవ్వాలని కోరారు. అదేవిధంగా మండలంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను అంగన్వాడి సెంటర్లకు కేటాయించాలని,అంగన్వాడి సెంటర్లకు సొంత భవనాలు లేక ఇబ్బందులను ఎదుర్కొంటామని తెలిపారు.ఆరోగ్యశాఖ అధికారి శ్రీలేఖ మాట్లాడారు.ఆరోగ్యవంతమైన మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.సంవత్సర కాలంలో మండలంలో ఒక డెంగ్యూ కేసు మాత్రమే నమోదయిందని చెప్పారు.ముఖ్యంగా ఇంటిలో నిలువ చేసుకొని నీరు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్త తీసుకోవాలన్నారు.వారానికి ఒకసారి నీటిని తీసివేసి డ్రమ్ములు,సంపులను శుభ్రపరచాలని తెలిపారు.డిప్యూటీ తహసిల్దార్ శశిశేఖర్ మాట్లాడారు.మే నెలలో ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను ఇవ్వబోతుందని చెప్పారు.రేషన్ లబ్ధిదారులు ఈ కేవైస్ చేపించుకోవాలని చెప్పారు. చాలామంది ఇప్పటివరకు ఈకేవైసీ చేపించుకోలేదని తెలిపారు.ఈ కేవైసీ చేపించుకో లేకపోతే ప్రజలు రేషన్ కోల్పోతారని సూచించారు.కచ్చితంగా ప్రజలు ఈకేవైసీ చేపించుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని ప్రజా ప్రతినిధులకు సూచించారు.ఎన్ఆర్జిఎస్ అధికారి శ్రీనివాసులు మాట్లాడారు.రైతులు తమ పొలాలలో ఫారం పొండు తీపించుకోవాలన్నారు.దీనివలన భూసారం పెరిగి నీటి నిల్వ ఉండి రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు.అదేవిధంగా రైతులు తమ పొలాలలో పండ్లు చెట్లు పెంచుకోవాలని తెలిపారు.మొక్కలను ప్రభుత్వమే ఉచితంగా అందించి మెయింటినెన్స్ ఖర్చుపొనిస్తుందని చెప్పారు.విద్యుత్ అధికారి నాగేంద్ర మాట్లాడారు.వినియోగదారులు సూర్యగర్ యోజన పథకం వినియోగించుకోవాలన్నారు ఉరుములు మెరుపులతో వర్షాలు రావడం జరిగింది. ప్రజలు విద్యుత్ పట్ల జాగ్రత్త ఉండాలని చెప్పారు. ముఖ్యంగా రేకుల షెడ్లు ఉన్న ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు డిప్యూటీ ఎంపీడీఓ సందీప్ మాట్లాడారు.ప్రభుత్వము పొలాలను రీసర్వే ఏ విధంగా అయితే చేస్తుందో ప్రజాల ఇళ్లను కూడా సర్వే చేసి పర్మినెంట్ ఇంటి నెంబర్ ఉండేలా పకడ్బందీగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అగ్నేశమ్మ,సర్పంచి విరుపాక్షి రెడ్డి, ఎంపీటీసీలు,సర్పంచులు,అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పిజిఆర్ఎస్



**బాపట్ల – నవభూమి :** జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీ దారుల వ్రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించారు. వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి, నిర్దిష్ట గడువులోపు చర్యలు తీసుకోని, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యల పై 44 అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.


## రెల్లల పాలెం గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని వినూత్న రీతిలో నిరసన



**మాడుగుల ఏప్రిల్ 28 నవభూమి** చీడికాడ : మండలంలో కోనాం పంచాయితీలో రెల్లల పాలెం గిరిజన గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలని పవన్ కళ్యాణ్ మామయ్య మా గ్రామానికి రోడ్డు వెయాలి చంద్రబాబు తాతయ్య మా గ్రామానికి రోడ్డు వేయాలని అంటూ సిఎం , డిప్యూటీ సిఎం ఇద్దరి ఫోటోల తో చిన్నారులు గిరిజనులు సోమవారం రెల్లలపాలెం గ్రామం వినూత్న రీతిలో నిరసన తెలిపారు.గిరిజన చిన్నారులకు గ్రామ ప్రజలకు ఆదివాసి గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి మద్దతుగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీడికాడ మండలంలో కోనాం పంచాయతీలో గిరిజన గ్రామమైన రెల్లలపాలెం గిరిజన గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గిరిజన చిన్నారులు గ్రామ ప్రజలు కోరుతు న్నారని తెలిపారు.మౌలిక సదుపాయాలు అందుబాటులో లేక బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారని 20-01-2025 న అనకాపల్లి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసామని , తర్వాత సర్వే కోసం అధికారులు వచ్చి రోడ్డు సెంక్షన్ కోసం ప్రతిపాదనలు పంపిస్తున్నామని అధికారులు తెలియజేశారని అన్నారు.రోడ్డు సదుపాయం లేకపోవడంతో చిన్న పిల్లలు అంగన్వాడి సెంటర్ కు దూరం అయ్యారు. స్కూలు కి వెళ్లడానికి విద్యకు దూరం అయ్యారు.ఆరోగ్యాలు బాగోకపోతే డోలి కట్టుకొని పది కిలోమీటర్లు డోలి మోతతో కాళి నడకన వెళ్ళవలసి వస్తుందని వైద్యానికి దూరం అయ్యారు.నిత్యవసర వస్తువులు తీసుకురావడానికి దేవరపల్లి 25 కిలోమీటర్లు కోణం 10 కిలోమీటర్లు సంత లకు వెళ్లి భుజాలపై తలపై నిత్యవసర వస్తువులు మూసుకొని రావాల్సి వస్తుంది అని అన్నారు. పవన్ కళ్యాణ్ , చంద్రబాబు , జిల్లా కలెక్టర్ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే రెల్లలపాలెం గిరిజన గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలని నరసింహమూర్తి కోరారు.ఈ కార్యక్రమంలో ఇరట ఈశ్వరమ్మ , కోట గంగమ్మ , దాయిరి దేముడమ్మ , కోట మల్లమ్మ , సోమల సూర్యనారయణ చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 1న ఆత్మకూరులో సీఎం పర్యటన

**ఆత్మకూరు నవభూమి, ఏప్రిల్ 29** మే నెల 1వ తేదీన సీఎం చంద్రబాబు నాయుడు ఆత్మకూరులో పర్యటించనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. సీఎం కార్యాలయం నుంచి తనకు ప్రాథమికంగా సమాచారం అందిందని, త్వరలోనే అధికారికంగా ఖరారు కావాల్సి ఉందని మంత్రి చెప్పారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం పర్యటన కు ముందస్తుగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులతో ప్రాథమికంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేనెలా ఒకటిన ఆత్మకూరు సమీప గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం, నారంపేట వద్ద ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్కు ప్రారంభోత్సవం, పార్టీ కార్యకర్తలతో సమావేశంలో సీఎం పాల్గొంటారని తెలిపారు .ప్రాథమికంగా సమాచారం అందినట్టు మంత్రి చెప్పారు. సీఎం పర్యటనకు సంబంధించి అనువైన ప్రాంతాన్ని హెలిప్యాడ్ కోసం ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఆర్ అండ్ బి, రెవెన్యూ, పోలీసు, ఎలక్ట్రికల్, మున్సిపల్ శాఖల అధికారులు సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. త్వరలో సీఎం పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఖరారు కానున్నట్లు మంత్రి చెప్పారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, డీఎస్పీ వేణుగోపాల్, ఆర్ అండ్ బి ఎస్ ఈ గంగాధర్, ఈఈ మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సభ్యత కార్డులు కార్యకర్తలకి కొండంత అండ

**మర్రిపాడు, (నవభూమి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ధర్మదాయ దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు మర్రిపాడు మండల అధ్యక్షుడు ఆరికట్ల జనార్దన్ నాయుడు సారథ్యంలో ఖాదర్ పూర్ టిడిపి నాయకులు అన్నవరపు నారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా టిడిపి కార్యకర్తలకు సభ్యత కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలకు అండగా ఉండాలని ఒక మంచి ఆలోచన తో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చినందుకు చాలా సంతోషమని వారు అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం అధికారంలో ఉన్న వైసిపి కార్యకర్తలకి చినిగిపోయే చొక్కాలే చివరకు మిగిలాయని వారు అన్నారు అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాకముందే మంచి అభివృద్ధి కార్యక్రమాలతో దూసుకుపోతుందని హర్షం వ్యక్తం చేశారు అంతేకాకుండా మెట్ట ప్రాంతమైన మండల కేంద్రమైన మర్రిపాడు లో పలు గ్రామాలలో కొన్ని వందల ఎకరాలు బిడుగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ధర్మదాయ దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి దృష్టిలో హై లెవెల్ కెనాల్ పూర్తి చేసి బిడుగా మారిన పొలాలన్నీ వ్యవసాయ రంగంలో పచ్చగా చూడాలని ఆయన ఆలోచన అని అన్నారు. అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వం హయాంలో రామనారాయణరెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి కాకపోయినా అసెంబ్లీలో సోమశిల హై లెవెల్ కెనాల్ పై మెట్ట ప్రాంతమైన మండలాలు నీళ్లు లేక చాలా ఇబ్బందికి గురవుతున్నారని ఈ విషయంపై అసెంబ్లీలో గళం ఇప్పిన నాయకుడని అలాంటి నాయకున్ని ఆత్మకూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నందుకు చాలా సంతోషమని కొని ఆడారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏగోని వెంకటేశ్వర్లు, గువ్వల పెంచల్ రెడ్డి, ఖాదర్పూర్ మాజీ సర్పంచ్ ఏగోని నరసింహారెడ్డి, అన్నవరపు తిరుపతిరెడ్డి టిడిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధతో పని చెయ్యాలి





**బాపట్ల – నవభూమి :** బాపట్ల జిల్లాలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ప్రజల సంతృప్తి మేరకు పరిష్కరించాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో పబ్లిక్ ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో పబ్లిక్ ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన పెన్షన్లు, గృహాలు, ఇంటి పట్టాలు, బ్యాంకు రుణాలను మంజూరు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మహిళలకు రుణాలు అందించ డానికి 12వేల500 పాడి గేదెల పెంపకం యూనిట్లు మంజూరు లక్ష్యం ఉందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో పబ్లిక్ ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యంతో అమలు చేసే కార్యక్రమంలో ప్రతి మండలంలో 500 మందిని గుర్తించి బ్యాంకు రుణాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధామాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజె దిబోరా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# మొదలైన టీడీపీ సంస్తాగత ఎన్నికల కార్యక్రమం



**మాడుగుల ఏప్రిల్ 28 నవభూమి** మాడుగుల : మండలం లోని టీడీపీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఏప్రిల్ 28 న ప్రారంభమైన ఈ టీడీపీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమం మే 6 వ తేది వరకు ప్రతి గ్రామం లో నిర్వహించి గ్రామ కమిటీలను ఎన్నుకుంటామని అన్నారు. ఈ సంస్థాగత ఎన్నికల కార్యక్రమం లో భాగంగా మండలం లోని ఆవురువాడ , కింతలి , కె.వల్లాపురం , జేడి పేట గ్రామాల్లో గ్రామ కమిటీల ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు , పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి




**మాడుగుల ఏప్రిల్ 28 నవభూమి మాడుగుల :** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక గ్రంథాలయం లో గ్రంథాలయ అధికారి వై.వెంకటేశ్వర్లు ఆధ్వర్యం లో వేసవి విజ్ఞాన శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. వేసవి లో విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు , మానసిక ఉల్లాసం పెంచేందుకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి కోరారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరాలు ఈ నెల 28 నుంచి జూన్ 6 వ తేది వరకు 40 రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో శ్రీనాధు శ్రీనివాస రావు , దంగేటి సూర్యా రావు , పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.మూర్తి బాబు , పంచాయితీ అధికారులు , విశాఖ డెయిరీ పాల సొసైటీ మాజీ అధ్యక్షులు బొడ్డేటి గంగాధర రావు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలి

◆ జిల్లాలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, ఏప్రిల్ 28: నవభూమి** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీదారులకు సూచించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్,డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 445 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పులను తీసుకురావాలని అర్జీదారులకు సూచించారు. ఆ స్లిప్పుల ద్వారానే గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించి సమస్య పరిష్కారమైందా లేదా తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. తాను అసిస్టెంట్ కలెక్టర్ గా జిల్లాలో పని చేస్తున్నప్పుడు కళ్యాణదుర్గంలో సబ్ కలెక్టర్ గా శిక్షణ తీసుకుంటున్న సమయంలో అప్పటి డిప్యూటీ కలెక్టర్ రామారావు పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వడం చూశానన్నారు. ఆ కోచింగ్ పొందిన వారిలో చాలామంది ఎస్ఐలుగాను, ఇతర హోదాలలో పనిచేస్తున్నారన్నారు. మే 25వ తేదీన యూపీఎస్సీ ద్వారా నిర్వహించే సివిల్ సర్వీసెస్(ప్రిలిమినరీ) పరీక్ష – 2025 లో పాల్గొనే అభ్యర్థులకు ఉచిత కోచింగ్ తరగతులు నిర్వహించడానికి ఏ ఆర్ జి రిఫ్లెక్షన్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. వారికి జిల్లా యంత్రాంగం నుంచి సహకారం అందించాలన్నారు. ప్రతిభ అనేది ఢిల్లీ, హైదరాబాదులాంటి పట్టణాల్లోనే ఉండదని, అనంతపురంలాంటి ప్రాంతాల్లో కూడా ప్రతిభ గలవారు ఉన్నారన్నారు. అలాంటి వారికి ఆర్థిక, ఇతర సమస్యలు అడ్డుకారాదనే ఉద్దేశంతో సివిల్ సర్వీసెస్ లో ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం సివిల్ సర్వీస్ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులకు మే 4వ తేదీన ఒక ఎంట్రెన్స్ టెస్ట్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఆ పరీక్ష నిర్వహించే ప్రాంతం మరియు సమయం తర్వాత తెలియజేయడం జరుగుతుందన్నారు. ఆ ఎంట్రన్స్ టెస్ట్ లో మంచి మార్కులు తెచ్చుకున్న వారికి 20 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పశువులకు నీటి తొట్టెలను కూడా జిల్లాలో ఏర్పాటు చేయాల్సిందిగా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జలశక్తి అభియాన్ కార్యక్రమంనకు సంబంధించి జిల్లా అధికారులకు లాగిన్ ఇవ్వడం జరిగిందని, ఆ లాగిన్ ను ఓపెన్ చేసుకొని వారి వారి శాఖలలో జరిగిన కార్యక్రమాలను అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భారతదేశంలోనే జిల్లా పదకొండవ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఛత్తీస్ ఘడ్, గుజరాత్, రాజస్థాన్ లలో బాగా నిర్వహిస్తున్నారని, మన జిల్లాలో కూడా ఈ కార్యక్రమాలను అత్యంత సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యాలయ పరిశుభ్రతపై జిల్లా అధికారులు రిజిస్టర్లను నిర్వహించాలన్నారు. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయ తనిఖీలకు తాను వచ్చినప్పుడు ఆ రిజిస్టర్ ను చూడటం జరుగుతుందన్నారు. చిత్తశుద్ధితో స్వచ్ఛతా కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. స్వచ్ఛతా కార్యక్రమం నిరంతరం జరగాల్సి ఉంటుందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ చేపట్టిన కార్యక్రమాలు బాగా ఉన్నాయన్నారు. కౌమార బాలికలు, బాల్యవివాహాలు, మహిళా సమస్యలపై మరింత శ్రద్ధతో కార్యక్రమాలను అధికారులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అనంత ఆణిముత్యాలు ఎడ్యుకేషన్ సొసైటీకి అనంతపురం ఆర్డీవో, సిబ్బంది మరియు డివిజన్లోని తహసిల్దార్లు 75,000/- రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ కు అందజేశారు. అలాగే కళ్యాణదుర్గం ఆర్డీవో, సిబ్బంది మరియు డివిజన్లోని తహసిల్దార్లు 70,000/- రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు, సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు నూతన అసిస్టెంట్ కలెక్టర్ కేటాయింపు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన అసిస్టెంట్ కలెక్టర్**

**అసిస్టెంట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సచిన్ రహార్**



**అనంతపురం, ఏప్రిల్ 28 : నవభూమి** ప్రభుత్వం అనంతపురం జిల్లాకు నూతన అసిస్టెంట్ కలెక్టర్ ను కేటాయించింది. ఈ మేరకు సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ను నూతన అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. అనంతరం నూతన అసిస్టెంట్ కలెక్టర్ జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మను కలిసి పూల మొక్క అందజేశారు. తదనంతరం కలెక్టరేట్ లోని అసిస్టెంట్ కలెక్టర్ ఛాంబర్ లో నూతన అసిస్టెంట్ కలెక్టర్ గా సచిన్ రహర్, ఐ.ఏ.ఎస్ బాధ్యతలు స్వీకరించారు. రాజస్థాన్ కు చెందిన సచిన్ రహర్ 2024 ఐ.ఏ.ఎస్ బ్యాచ్ కు చెందినవారు.

# పోతనూరు గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు ప్రారంభం



**దెందులూరు, ఏప్రిల్ 28 : నవభూమి** మండలంలోని పోతునూరు శాఖ గ్రంథాలయంలో విజ్ఞాన శిక్షణ తరగతులు ఘనంగా నిర్వహించారు. వివిధ స్కూల్ ల నుండి విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ శిక్షణ తరగతులను పోతునూరు జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్.కె అస్సాన్ వలి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వలి మాట్లాడుతూ గ్రంథాలయాల ఆవశ్యత గురించి చెప్పి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. మరొక రిసోర్స్ పర్సన్ ఎల్ యేసయ్య మాట్లాడుతూ పిల్లలకు జీకే మరియు ఇంగ్లీష్ స్కిల్స్ గురించి బోధించారు. అనంతరం పిల్లలకు స్నాక్స్ అందించారు.

# భావనారాయణ స్వామివారి 1432వ నవానిక బ్రహ్మోత్సవాలు ఆహ్వాన పత్రికలు ప్రారంభం



**బాపట్ల – నవభూమి :** బాపట్ల జిల్లా బాపట్ల మండలం బాపట్ల పట్టణంలో వేంచేసియున్న శ్రీ రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామివారి 1432వ నవానిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదగా ఆహ్వాన పత్రికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేశ్వర్లు,పార్టీ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై ఎలుకల దాడి మీద చర్యలుతప్పవు:ఎమ్మెల్యే దగ్గుపాటి

◆ తాగునీటి సమస్యపై వెంటనే స్పందన..కుకింగ్ రూమ్‌లో అపరిశుభ్రతపై ఆగ్రహం

◆ ఒక్కో రూమ్‌లో 20మంది ఉన్నామంటూ విద్యార్థినుల ఆవేదన

◆ గత ఐదేళ్లలో చిన్న అభివృద్ధి కూడా ఇక్కడ లేదన్న ఎమ్మెల్యే

◆ కేఎస్ఎన్ కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే





**అనంతపురం ఏప్రిల్ 28 నవభూమి** అనంతపురం నగరంలోని కేఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులపై ఎలుకలు దాడి చేసిన సంఘటన మీద విచారణ జరుగుతోందని ఇందులో బాధ్యులపై కచ్చితంగా చర్యలు ఉంటాయని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం కళాశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొత్తం కళాశాల ఆవరణం, వసతి గృహం చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులనడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఒకే రూమ్ లో 20 మంది వరకు విద్యార్థులు ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తాగునీటి పైప్ లైన్ సమస్య ఉందని కూడా చెప్పారు. వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో తాగునీటి పైప్ లైన్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ తర్వాత కుకింగ్ రూమ్ లో అపరిశుభ్ర వాతావరణం ఉండటంపై ఆయన అక్కడ సిబ్బందిని మందలించారు. ఇలాంటి పరిస్థితి ఉంటే విద్యార్థులు అనారోగ్యానికి గురికారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి ప్రతి నెల సడన్ విజిట్స్ ఉంటాయని ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలతో పాటు వసతి గృహంలో అన్నీ పరిశీలించమని 2014 నుంచి 19 మధ్య కాలంలో జరిగిన నిర్మాణాలే ఇక్కడ కనిపిస్తున్నాయన్నారు. చాలా చోట్ల అసంపూర్తిగా నిర్మాణాలు ఉన్నాయని గత ఐదేళ్లలో చిన్న అభివృద్ధి కూడా ఇక్కడ జరగలేదని ఆయన అన్నారు. కాంపౌండ్ వాల్ సమస్య కూడా తన దృష్టికి వచ్చిందన్నారు. వీటన్నింటిని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. విద్యాలయాల్లో చిన్న సమస్య ఉన్నా మంత్రి నారా లోకేష్ స్పందిస్తున్నారని.. ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ విద్యాలయాలను మారుస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీ నరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, కార్పొరేటర్ బాలాంజనేయులు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మాజీ కార్పొరేటర్ రాజారావు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సైఫుద్దీన్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జేఎం భాష, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, జనసేన నగర కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, వెంకటేశ్వర రెడ్డి, నారాయణస్వామి, జస్వంత్ వ్యాస్, సికిందర్, డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన 48 బాటిల్స్ డిఫెన్స్ మద్యం స్వాధీనం

**బాపట్ల – నవ భూమి :** బాపట్లలో సోమవారం న రాబడిన సమాచారం మేరకు, బాపట్ల ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బాపట్ల టౌన్ లోని సంజయ్ గాంధీ కాలనీ లో దాడులు నిర్వహించి, కుప్పిలి నాగ సాయి గణేశ్ అను వ్యక్తి ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 750 ఎం ఎల్ పరిమాణం కలిగిన (48) డిఫెన్స్ మద్యం సీసాలను సీజ్ చేయడమైనది. తదుపరి, కుప్పిలి నాగ సాయి గణేశ్ అను వ్యక్తిని అరెస్ట్ చేసి, రిమాండు కు తరలించడమైనది. తదుపరి, బాపట్ల ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.గీతిక ఎవరైనా సరే, డిఫెన్స్ మద్యం లేదా నాన్–డ్యూటీ పైడ్ లిక్కర్ ను అమ్ముతున్నా, నిల్వ ఉంచిన , సరఫరా చేస్తున్నట్లు సమాచారం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ పి గీతిక తెలిపారు. ఈ దాడులలో బాపట్ల ప్రొహిబిషన్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.గీతిక , సబ్–ఇన్స్పెక్టర్లు డి.ప్రభుదాస్, ఎస్.మౌనిక సిబ్బంది పాల్గొన్నారు.



# పాకిస్థానీయులకు ఆశ్రయం ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

**బాపట్ల నవభూమి :** జిల్లాలో ఎవరైనా పాకిస్థానీయులు నివాసం ఉంటుంటే తక్షణం దేశం వదిలి వెళ్లాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి ఘటన వలన భారత్ పాక్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో, భారతీయ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పాకిస్తాన్ జాతీయుల వీసా లను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినందున పాకిస్తాన్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాలను జారీ చేసినారు. అధికారికంగా ప్రస్తుతం బాపట్ల జిల్లాలో పాకిస్తానీలు అధికారికంగా ఎవరు లేరని ఎవరైనా అక్రమంగా ఉన్నట్లయితే వెంటనే దేశం వదిలి వెళ్లాలని ఎస్పి తెలిపారు. లేనియెడల వీసా నిబంధనలు ఇతర చట్ట ఉల్లంఘనల కింద కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ కోణాలలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ వర్గాలు ఆరా తీస్తున్నాయన్నారు. తక్షణ వీసాలు, వ్యాపారం, సినిమా, జర్నలిజం, రవాణా, సమావేశాలు, పర్వతారోహణ, విద్యార్థి, సందర్శన(విజిటర్స్), బృంద పర్యటనలు(గ్రూప్ టూరిస్ట్), యాత్రిక(పిలిగ్రిమ్స్), పాకిస్తాన్ దేశీ యాత్రిక బృంద వీసాలు వంటి వాటిపై ఎవరైనా జిల్లాలో ఉంటే తక్షణం దేశం విడిచి వెళ్ళాలని ఎస్పీ తెలిపారు. పాకిస్తాన్ వీసాలతో ఎవరైనా అక్రమంగా నివసిస్తుంటే అట్టివారిపైన, అటువంటి వారికి ఆశ్రయం ఇచ్చిన వారిపైనా చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ శాఖ తీసుకుని చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్పి తెలిపారు. ఎవరైనా పాకిస్తానీయులు ఉన్నట్లు తెలిస్తే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని తెలిపారు.



# పరిశుభ్రత బాపట్లలో ప్రజల సహకారం కావాలి



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలోని పలు కాలిని లు,జగనన్న కాలనీలలో ఉండే ప్రజలకు చెత్త సేకరణ కార్యక్రమంపై పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి ఆదేశాలతో అవగాహన కల్పిస్తున్నామని సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ అన్నారు.ప్రజలు నివాసాలలో వచ్చే చెత్తను తగలబెడుతూ,రహదారుల వెంబడి వేయడం ద్వారా విస్తున్న గాలులకు చెత్త రోడ్డు వెంబడి గాలికి పోతూ అపరిశుభ్రంగా ఉంటుందన్నారు. జగనన్న కాలనీలలో ఉండే ప్రజలతోపాటు పట్టణంలోని అనేక ప్రాంతాలలో ఉండే ప్రజలందరూ వారి నివాసాలలో వచ్చే చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేసి తమ సిబ్బంది వచ్చిన సమయంలో అందజేయాలన్నారు. సేకరించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించి పట్టణంలోని అన్ని రహదారులను పరిశుభ్రంగా ఉంచుతామన్నారు. బాపట్ల ను పరిశుభ్రత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తమ సిబ్బందికి సహకరించి చెత్తను తమ సిబ్బంది వచ్చిన సమయాలలో అందచేసి పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ పుట్టలమ్మ అమ్మ వారి తిరునాళ్లలో వేగేశన



**బాపట్ల - నవభూమి :** కర్లపాలెం మండలం యాజలి గ్రామ దేవత శ్రీ శ్రీ పుట్టలమ్మ అమ్మ వారి తిరునాళ్ల సందర్భంగా అమ్మవారికి బాపట్ల ఎమ్మెల్యే వేగేసన నరేంద్ర వర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పూర్వ విద్యార్థుల సమావేశం



**ఓబుళదేవరచెరువు, నవభూమి :** స్థానిక జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో 1983- 84లో పదో తరగతి చదివిన విద్యార్థులు దాదాపు 42 సంవత్సరాల తర్వాత అదే పాఠశాలలో ఆదివారం సమావేశమయ్యారు. నాటి ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, బాబాఫకృద్దీన, జమాల్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, పూర్వ విద్యార్థులు శ్రీనివాసరాజు, ఉట్ల మహేశ్వర్‌రెడ్డి, గొర్తిపల్లి మహమూబ్‌బాషా, నరసింహులు, గిరి, పద్మ, లక్ష్మీనరసమ్మ, టీసీ ఓబులేసు, లక్ష్మీనర్సు, టీచర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం




**నల్లమాడ, నవభూమి :** స్థానిక ఆర్డీటీ కార్యాలయంలో ఆర్సీపీ ఆధ్వర్యంలో న్యాయసేవా సదస్సును ఆదివారం నిర్వహించారు. ఇందులో హైకోర్టు న్యాయవాది పి.నరసింహులు మాట్లాడుతూ.. సమాజంలో చాలా మందికి చట్టాలు, హక్కులపై అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి సదస్సులు నిర్వహించడం వల్ల ప్రజలకు అవగాహన కలుగుతుందన్నారు. సెల్‌ఫోన్ల అతి వినియోగం వల్ల నేటి యువత చెడిపోతోందని, వారిపై తల్లిదండ్రులు నిఘా వేసి ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, సీనియర్ జర్నలిస్టు చందనబాబు, ఆర్సీపీ మల్లె గంగాధర్, ఏటీఎల్ వన్నూర్‌స్వామి, ఓడీసీ ఆర్సీపీ మున్నా, బుట్టి నాగభూషణ నాయుడు, రైతు సంఘం నాయకులు చంద్రమోహనరెడ్డి, రామచంద్ర, గంగన్న, వెంకటయ్య, లక్ష్మీనరసమ్మ, మాజీ సర్పంచ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు

## బురుజు పునర్నిర్మాణం

**నంబులపూలకుంట, నవభూమి :** మండలంలోని శతాబ్దాల క్రితం గోవిందురాజులపల్లి ఏర్పడక ముందు నుంచి అక్కడ 30 అడుగుల ఎత్తైన ఇరగలమ్మ బురుజుడేంది. కాలక్రమేణ రాతితో నిర్మించిన ఆ బురుజు వర్షాలకు పూ ర్తిగా దెబ్బతిని పడిపోయింది. దీంతో గ్రామస్థులు చందాలు వేసుకుని... దాదాపు రూ. పది లక్షలకుపైగా ఖర్చు చేసి రాతితో ఆ బురుజును పునర్నిర్మించారు. ఇటీవల దీని నిర్మాణం పూర్తయింది. బురుజు పై భాగంగాలో విద్యుత దీపాలను ఏర్పాటు చేశారు.



### కూటమి సర్కార్ ప్రజల పక్షపాతి..

# సంక్షేమానికి పెద్దపీట





మంత్రి గొట్టిపాటి రవికుమార్



**కందుకూరు, ఏప్రిల్ 28 (నవభూమి)** కూటమి ప్రభుత్వం ప్రజల పక్షపాతి అని, వారి సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. కందుకూరు నియోజకవర్గంలో సోమవారం పర్యటించిన ఆయన, ఉలవపాడు మండలం మన్నేటికోటలో సుమారు రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో లో-వోల్టేజ్ సమస్యల వల్ల రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతోనే ఈ సబ్ స్టేషన్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బద్ధిపూడి గ్రామంలో సీసీ రోడ్లు, వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. లోడ్ కు అనుగుణంగా అవసరమైన ప్రాంతాల్లో మరిన్ని సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని, దీనివల్ల కరెంటు కష్టాలు కొంతమేర తగ్గుతాయని మంత్రి వివరించారు. ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు రాయితీ లభిస్తుందని ఆయన వెల్లడించారు. అలాగే, సబ్ స్టేషన్లు ఉన్న ప్రాంతాల్లో పీఎం కుసుమ్ ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి చేసి రైతులకు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 10,000 సూర్య ఘర్ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, కేంద్ర సహకారంతో మొత్తం 20 లక్షల కనెక్షన్లకు అనుమతులు పొందామని మంత్రి తెలిపారు.సంక్షేమ పెన్షన్లతో నూతన శకానికి నాంది: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కేవలం సంక్షేమ పెన్షన్ల కోసమే సుమారు రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తూ నూతన శకానికి నాంది పలికిందని మంత్రి గొట్టిపాటి అన్నారు. గత ప్రభుత్వం రూ.2 వేల పెన్షన్‌ను రూ.3 వేలకు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకే సంతకంతో పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచడమే కాకుండా, రూ.4 వేల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచిందని ఆయన గుర్తు చేశారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.10 వేల నుంచి 25 లక్షల మందికి అందిస్తున్నామని, పూర్తిగా అంగవైకల్యం ఉన్నవారికి నెలకు రూ.15 వేలు పెన్షన్ ఇస్తున్నామని ఆయన వెల్లడించారు. గత ఐదేళ్లలో రోడ్ల మరమ్మత్తులకు రూపాయి కూడా ఖర్చు చేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.800 కోట్లతో రహదారుల మరమ్మత్తులు చేపట్టామని, రూ.600 కోట్లతో తారు రోడ్లు బాగు చేశామని ఆయన తెలిపారు. అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని, సూపర్ సిక్స్ లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, దశల వారీగా అన్ని హామీలు నెరవేరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు.రాజధాని కాలయాపనతో రాష్ట్రానికి అవమానంలి మూడు రాజధానులంటూ కాలయాపన చేసిన వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేసిందని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. రాష్ట్ర రాజధాని ఎక్కడని అంతా నవ్వుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మే 2న ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పునర్నిర్మాణం చేయనుండటం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో విశాఖలో సాఫ్ట్‌వేర్ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు. రాయలసీమలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని, దర్శి, కనిగిరి ప్రాంతాల్లో త్వరలోనే రెండు సోలార్ పార్క్‌లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.తెలుగుదేశంలోకి భారీగా చేరికలు ఉలవపాడు మండలం బద్ధిపూడి గ్రామానికి చెందిన రాఘవరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 కుటుంబాలు మంత్రి గొట్టిపాటి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని విశ్వాసంతోనే తామంతా టీడీపీలో చేరినట్లు పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే, కందుకూరు నియోజకవర్గంలో మత్స్యకార భరోసా అందుకున్న పలువురు లబ్ధిదారులు మంత్రికి తమ కృతజ్ఞతలు తెలిపారు.

## నీట్ యూజీ 2025 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



**బాపట్ల - నవభూమి :** సోమవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నీట్ యూజీ 2025 జిల్లా స్థాయి కో- ఆర్డినేషన్ కమిటీ సమావేశంను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ యు జి ప్రవేశ పరీక్షను మే 4 న నిర్వహించబడునని ఆయన అన్నారు. జిల్లాలో చీరాల నందు గల యార్లగడ్డ అన్నపూర్ణమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల , ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహిస్తారని ఆయన అన్నారు. ఈ పరీక్షకు మొత్తం 416 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరుగుతుందని ఆయన అన్నారు. ఉదయం 11 గంటల నుండి విద్యార్థులను పరీక్ష కేంద్రం లోనికి అనుమతిస్తారని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మరియు పరీక్ష రాసే ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కుర్చీలను ఏర్పాటు చేయాలన్నారు, కుర్చీకి కుర్చీ కి మధ్య దూరం ఉండే విధంగా చూడాలన్నారు. పరీక్ష హాల్లోనికి వెలుతురు బాగా వచ్చే విధంగా ఉండాలన్నారు. విద్యార్థులకు త్రాగడానికి నీళ్లు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరిగే హాలుకు నెంబర్లను వేయాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా నోటీసు బోర్డులను, హాల్ నెంబర్లను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరిగే ప్రాంతంలో 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఆయన ఆదేశించారు. కస్టోడియన్ బ్యాంకు కు వచ్చిన పరీక్ష పేపర్లను హాల్ సూపరింటెండెంట్లు పోలీసు వారి సహకారంతో తీసుకురావాలని ఆయన అన్నారు. పరీక్ష పేపర్లను తీసుకురావడానికి, పరీక్ష కేంద్రం వద్ద సెక్యూరిటీ కొరకు ఎంత మంది పోలీసు సిబ్బంది కావాలో తెలుపుతూ పోలీస్ శాఖ వారికి లేఖ వ్రాయాలని నీట్ యూజీ నోడల్ అధికారికి ఆయన సూచించారు. పరీక్షా కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రంలో ఎటువంటి మాస్ కాపీయింగ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని నోడల్ అధికారిని ఆయన ఆదేశించారు. పరీక్ష నిర్వహించే రూములను ముందుగా తనిఖీ చేసి వాటిని జిల్లా రెవెన్యూ అధికారి, పోలీస్ అధికారులు, నీట్ యూజీ నోడల్ అధికారి సమక్షంలో ఒకరోజు ముందు సీల్ వేయాలని, తదుపరి పరీక్ష జరిగే రోజున ఉదయం సీల్ వేసిన అధికారుల సమక్షంలోనే పరీక్ష గదులకు సీల్ తీయాలని ఆయన అధికారులకు సూచించారు. పిడబ్ల్యుడి విద్యార్థుల కొరకు పరీక్షా కేంద్రంలో వీల్ చైర్లను, సహాయకులను ఏర్పాటు చేయాలని ఆయన నోడల్ అధికారికి సూచించారు. పరీక్ష కేంద్రంలో సిబ్బంది అందరూ ఐడి కార్డులు ధరించాలని ఆయన అన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల దగ్గర ఎటువంటి నిషేధిత వస్తువులు ఉండకుండా జాగ్రత్త వహించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. నీట్ యూజీ 2025 పరీక్షలు సవ్యంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరిపేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, కేంద్రీయ విద్యాలయ ప్రధానోపాధ్యాయులు నీట్ యూజీ నోడల్ అధికారి మృదుల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ స్నేహలత, యార్లగడ్డ అన్నపూర్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయులు మురళి మరియు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి వైద్య శిబిరానికి భారీ స్పందన



**బుక్కపట్నం,నవభూమి :** సత్యసాయి యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు మండలంలోని పాముదుర్తి గ్రామంలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరానికి అనూహ్య సంద్పన లభించింది. ఈ వైద్యశిబిరంలో దాదాపు 173 మందికి పరీక్షలు నిర్వహించారు. కంటి, దంతాలు, గైనిక్, జనరల్ పరీక్షలు చేశారు. ఈ పరీక్షల్లో 20 మందికి మెరుగైన చికిత్స నిమిత్తం పుట్టపర్తి, బెంగుళూరులోని సత్యసాయి ఆసుపత్రులకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుమ, ప్రశాంత, నిఖిల్, క్రిష్ణాంజి, సీమా, యూకే వైద్యులు, సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణమూర్తి, మెడికల్ ఇనచార్జీ రావు, సర్పంచ జ్యోతి క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్‌లో పోలీసుల తనిఖీ



**డాబాగార్డెన్స్, నవభూమి :** కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్ర దాడి నేపథ్యంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో పోలీసుల తనిఖీలు కొనసాగుతున్నాయి. రైల్వే స్టేషన్, ఆర్టీసీ ద్వారకా కాంప్లెక్స్‌లో ఆదివారం విస్తృత సోదాలు నిర్వహించారు. టౌ టూన్ సీఐ ఎర్రన్నాయుడు ఆర్టీసీ కాంప్లెక్స్, ఎల్ఐసీ రోడ్డు, డీఆర్ఎం కార్యాలయం తదితర ప్రాంతాల్లో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రయాణికుల బ్యాగ్‌లు, కారు డిక్కీలు పరిశీలించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాత్రి గస్తీతో పాటు ప్రత్యేక నిఘా ఉంచామన్నారు ప్రజలు, ఎస్ఐలు సతీష్, మన్మథరావు, ఏఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## పేటలో అక్రమ లేఅవుట్లు

**పాయకరావుపేట, నవభూమి :** పాయకరావుపేట, చుట్టుపక్కల గ్రామాల్లో అనుమతుల్లేని లేఅవుట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వీఎంఆర్డీఏ అనుమతులు లేకుండా దర్జాగా ఇళ్ల స్థలాల లేఅవుట్లు వేస్తున్నారు. వీటిని అధికారులు పరిశీలించి, పనులు నిలిపివేయాలని ఆదేశించినా.. రియల్టర్లు బేఖాతరు చేస్తున్నారు. పాయకరావుపేట పంచాయతీలో వివిధచోట్ల సుమారు 200 ఎకరాల్లో వేసిన లేఅవుట్లలో ఒకటి, రెండు తప్పించి మిగిలినవన్నీ వీఎంఆర్డీఏ అనుమతుల్లేకుండా, కనీస నిబంధనలు పాటించలేదు. కొన్ని లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం చేపట్టి, పలువురు నివాసం వుంటున్నారు. ఈ లేఅవుట్లు వేసిన రియల్టర్లు.. రహదారులు, డ్రైనేజీలు వంటి సరిగా నిర్మించకపోవడంతో నివాసితులు ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోయి రహదారులు ముంపునకు గురవుతున్నాయి. వీటితోపాటు కొత్తగా వేస్తున్న అక్రమ లేఅవుట్లపై తరచూ పత్రికల్లో కథనాలు ప్రచురితమవుతున్నా సంబంధిత అధికారులు పెద్దగా స్పందించడంలేదు. దీంతో నెలకొకటి చొప్పున కొత్తగా అనుమతి లేని లేఅవుట్లు వెలుస్తున్నాయి. పట్టణ శివారులోని శ్మశానవాటికను ఆనుకుని ఉన్న వ్యవసాయ భూమిలో లేఅవుట్ వేయడానికి 'ల్యాండ్ కన్వర్షన్'కు పంచాయతీ నుంచి ఎటువంటి అనుమతి తీసుకోలేదు. లేఅవుట్ వేయడంతో పంచాయతీ అధికారులు వెళ్లి పనులు నిలిపివేయాలని, అన్ని అనుమతులు తీసుకున్న తరువాతే పనులు చేపట్టాలని ఆదేశించారు. అయినా లేఅవుట్ వేస్తున్న వ్యక్తులు ఈ ఆదేశాలను పట్టించుకోలేదు. కొద్దిరోజుల నుంచి లేఅవుట్‌లో పనులు చేస్తున్నారు. దీనికి సంబంధించి ల్యాండ్ కన్వర్షన్‌కి ఎటువంటి దరఖాస్తు చేయలేదని రెవెన్యూ అధికారులు చెబుతుండగా, లేఅవుట్ అనుమతి కోసం తమకు కూడా దరఖాస్తు అందలేదని పంచాయతీ అధికారులు చెబుతున్నారు. కానీ లేఅవుట్‌లో పనులు మాత్రం జరుగుతుండడం విశేషం. లేఅవుట్ వేస్తున్న వారికి రాజకీయ నాయకుల అండ ఉందన్న సమాచారంతో అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఈఓపీఆర్డీని సీహెచ్.చంద్రశేఖర్‌ను వివరణ కోరగా... వెంటనే పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# మాజీ సైనికులతో రాష్ట్ర కమిటీ ఆత్మీయ సమావేశం సంతోషదాయకం

**బాపట్ల - నవభూమి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం నార్త్ డివిజన్ ఉపాధ్యక్షులు పూర్ణ చంద్ర రావు,రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన పలాస అధ్యక్షులు ఇళ్లా మన్మథ రావు ల ఆధ్వర్యంలో పలాస మరియు నార్త్ డివిజన్ లో గల మాజీ సైనికులతోను మరియు కుటుంబ సభ్యుల తో ను ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం సంతోషదాయకంగా ముగిసినట్టు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. రాష్ట్ర కమిటీ తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్ మరియు ట్రెజరర్ ఉమా మహేశ్వరరావు లు కూడా ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొని పలు అంశాలపై మాజీ సైనికులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, ప్రతి మాజీ సైనికుడు క్రమశిక్షణతో ఉంటూ తమ స్తానిక అసోసియేషన్ లతో పాటు రాష్ట్ర అసోసియేషన్ కు కూడా సహకరించాలి అని కోరారు. భారతీయులపై ఉగ్రవాదులు దాడులు చేస్తున్న నేపథ్యంలో, సైనికులతో పాటు మాజీ సైనికులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సైనికులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం మాజీ సైనికుల తరపున నిలబడి పోరాటం చేయటానికి సిద్ధం గా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. మొదటిసారి ఎన్నికల ద్వారా ఏర్పడిన రాష్ట్ర కమిటీ పై ఉత్తరాంధ్ర మాజీ సైనికులు చూపించిన ప్రేమానురాగాలు మరువలేనివి అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. రాష్ట్ర కమిటీపై మాజీ సైనికులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోము అని తెలియ జేసి, తమ శాయశక్తులా మాజీ సైనికుల సంక్షేమం కోసం పాటుపడతాము అని రాష్ట్ర కమిటీ సభ్యులు తెలియ జేశారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర తో పాటు ప్రధాన కార్యదర్శి సూరెడ్డి మరియు కోశాధికారి ఉమామహేశ్వరరావు లను దుస్సాలువాలతోను పుష్పగుచ్ఛాలతోను సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర పలు సమస్యలపై మాజీ సైనికులనుండి వినతులు స్వీకరించారు. అంతిమంగా పెహల్గాం ఉగ్రవాదుల దాడిలో నావెల్ ఆఫీసర్ వినయ్ నర్వాల్ తో పాటు అసువులు బాసిన భారతీయులకు నివాళులు జోహార్లు అర్పిస్తూ భారతమాతకు జేజేలు పలుకుతూ పలాస పట్టణంలో భారీ శాంతియుత క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రూప్ కెప్టెన్ ఈశ్వరరావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం నార్త్ డివిజన్ ఉపాధ్యక్షులు పూర్ణ చంద్ర రావు కటకం, నార్త్ డివిజన్ జాయింట్ సెక్రటరీ ఎం రామకృష్ణా రావు, నావెల్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ రబ్బానీ పాషా, ఏ పి ఆర్ ఎం ఎస్ ఎస్ ఎస్ సభ్యులు పాపారావు, పలాస అసోసియేషన్ సభ్యులు, వీరనారీమణులు పాల్గొన్నారు.



